Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 137 | Thursday 01.05.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 137 | గురువారం 01. 05. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4


సింహాచలం అప్పన్నస్వామి చందనోత్సవంలో...

# అపశ్రుతి...

## గోడ కూలడంతో ఎనిమిది మంది భక్తులు మృతి

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఏపీ విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్నస్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటు చేసుకున్నది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గూడకూలడంతో ఎనిమిది మంది మృతి చెందారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బుధవారం వేకువ జామున 2.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకున్నది. సింహాచలంలో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. సింహగిరి బస్టాప్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కుప్పకూలింది. ఈదురుగాలులకు భారీ టెంట్ ఎగిరి గోడపై టెంట్ పడడంతో కూలినట్లు తెలుస్తున్నది. ఇటీవలనే రూ.300 టికెట్ క్యూలైన్ వద్ద భారీ గోడను నిర్మించారు. శిథిలాలల కింద మరికొంత మంది చిక్కుకొని ఉండవచ్చని అనుమానిస్తున్నారు. సంఘటనా స్థలంలో ఎస్‌డీఆర్ఎఫ్, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను కేజీహెచ్‌కు తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు

మిగతా 2 లో



సింహాచలం ఘటన...

## దురదృష్టకరం

: కల్వకుంట్ల తారకరామారావు



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : ఏపీలోని సింహాచలం అప్పన్నస్వామి ఆలయం వద్ద తెల్లవారు జామున జరిగిన ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించించారు. ఈ విషాదకర వార్త తనను తీవ్రంగా బాధించిందని పేర్కొన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నానన్నారు. గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు అత్యంత బాధాకరమని,

మిగతా 2 లో

సనాతన ధర్మ పరిరక్షణ...

## ఏమైంది

: ప్రశ్నించిన శ్యామల



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతిచెందిన దుర్ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. అయితే, ఈ ఘటన నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల సంచలన వ్యాఖ్యలు చేశారు. పిఠాపురం పీఠాధిపతి పవన్ కల్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణ ఏమైందని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి హైందవులు విశ్వాసం కోల్పోయేలా, హైందవ ధర్మానికి వ్యతిరేకంగా వరుస సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని శ్యామల

మిగతా 2 లో

సింహాచలం దుర్ఘటనపై...

## బాబు దిగ్భ్రాంతి

- సింహాచలం మృతులకు రూ. 25 లక్షల పరిహారం
- రూ. 300 టికెట్ కౌంటర్ వద్ద గోడ కూలి ఏడుగురు భక్తుల మృతి
- క్షతగాత్రులకు రూ. 3 లక్షల చొప్పున పరిహారం
- ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- మంత్రులు, ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్
- సింహాచలం ఘటన దురదృష్టకరం: డిప్యూటీ సీఎం పవన్
- సింహాచలం దుర్ఘటనపై పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన జనసేనాని
- బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని హామీ



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గోడ కూలి భక్తులు మృతి చెందిన ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. భారీ వర్షాల కారణంగానే గోడ కూలిందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సింహాచలంలో పరిస్థితిపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడానని,

మిగతా 2 లో

ఏడాది పాలనలోనే...

## దారుణమైన పరిస్థితులు

: మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి



విశాఖపట్నం, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : చంద్రబాబు ఏడాది పాలనలోనే దారుణమైన పరిస్థితులు.. అదీ ఆలయాల్లో చూడాల్సి వస్తోందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం సింహాచలం బాధిత

మిగతా 2 లో

గోడ కూలుతుందని ఎవరూ...

## అనుకోలేదు..: మంత్రి

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం: అనిత – సింహాచలం ఆలయం వద్ద గోడకూలి ఏడుగురి మృతి


తాము దర్శనం చేసుకుని వచ్చాక గోడ కూలిన ప్రమాదం గురించి తెలిసిందన్న అనిత

అర్ధరాత్రి వర్షం పడుతున్న సమయంలో కూడా తాము ఇక్కడే ఉన్నామని వెల్లడి

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి చందనోత్సవం సందర్భంగా తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన దుర్ఘటనలో ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. హోంమంత్రి వంగలపూడి అనిత స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించడంతో పాటు మృతుల కుటుంబాలకు భారీ పరిహారాన్ని ప్రకటించారు. సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించిన అనంతరం ఆమె మీడియాతో

మిగతా 2 లో





స్త్రీ జన్మను అపవిత్రం...

## చేయొద్దు : సీపీఐ

హైదరాబాద్‌లో అందాల పోటీల నిర్వహణపై నారాయణ మండిపాటు

స్త్రీ జాతిని అవమానిస్తున్నారని ఆగ్రహం

మహిళల స్వయం ఉపాధిని ప్రోత్సహించాలని ప్రభుత్వానికి సూచన

హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో అందాల పోటీలు నిర్వహించనుండటంపై సీపీఐ నేత నారాయణ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తిరుపతి జిల్లా గూడూరులో తన మేనకోడలికి చెందిన ఓ వాణిజ్య సంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆయన, ఈ విషయంపై మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అందాల పోటీలు

మిగతా 2 లో

పవన్ కల్యాణ్ ఇప్పుడు...

## ప్రాయశ్చిత్త దీక్ష చేయాలి

సింహాచలం ఆలయం వద్ద ఏడుగురి మృతి ప్రభుత్వ వైఫల్యమేనన్న వెల్లంపల్లి

చందనోత్సవ ఏర్పాట్లపై నిర్లక్ష్యం వహించారని మండిపాటు

మంత్రులు అక్కడే ఉన్నా ఏర్పాట్లను పట్టించుకోలేదని విమర్శ



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** : సింహాచలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవంలో

మిగతా 2 లో

# సంపాదకీయం

## అందుతున్న మేకిన్ ఇండియా ఫలాలు

మన పరిశ్రమలు కొత్త భారత్‌ను ప్రపంచానికి పరిచయం చేస్తున్నాయి. భారత పారిశ్రామిక రథానికి చోదక శక్తిగా పనిచేస్తున్నాయి. మేక్ ఇన్ ఇండియాకు అసలైన మోడల్ గా నిలుస్తున్నాయి. భారత్ మారుతోంది. ఒప్పుడు ఎన్నో దిగుమతులు.. ఇప్పుడు అన్నీ ఉత్పత్తులే. మేకిన్ ఇండియా నినాదం క్రమంగా ప్రతిఫలాలను ఇస్తోంది. ప్రధాని మోదీ కలలు సాకారమవుతుండడంతో పాటు.. దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తోంది. 2014లో ప్రతిష్టాత్మకంగా మేకిన్ ఇండియాను లాంచ్ చేశారు మోదీ. భారత్‌ను ప్రపంచంలో టాప్ ఉత్పత్తి దేశంగా మార్చేందుకు కలలు కన్నారు. దీనికోసం పక్కా ప్రణాళికలతో ముందుకు సాగారు. పదేళ్ల తర్వాత ఇప్పుడు దాని ప్రతిఫలాలను దేశం చూస్తోంది. 2014లో దేశంలో 80శాతం మొబైల్ ఫోన్లను దిగుమతి చేసుకునే పరిస్థితుల్లో ఉంటే.. ఇప్పుడు 99.9శాతం మొబైల్స్ ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయి. అంతేకాదు.. యూకే, నెదర్లాండ్స్, ఆస్ట్రియా, ఇటలీ, సౌతాఫ్రికా వంటి దేశాలకు ఎగుమతులు కూడా సాగుతున్నాయి. డిఫెన్స్ ప్రొడక్షన్‌తోపాటు.. అంతరిక్షం, ఎలక్ట్రిక్ వాహనాలు, సెమీకండక్టర్ల తయారీ, నిర్మాణ రంగం, రైల్వే ఇన్‌ఫ్రాలోనూ అద్భుత ఫలితాలను సాధిస్తోంది.స్వదేశీ కంపెనీలైన పతంజలి, టాటా, అమూల్ వంటివి ఇండియన్ గ్రోత్ స్టోరీని మారుస్తున్నాయి.స్వదేశీ ఉద్యమం స్వాతంత్ర పోరాటంలో కీలకమైన ఘట్టం. ఇప్పుడు మరోసారి అదే స్వదేశీ ఉద్యమం.. భారత్ స్వయ సంవృద్ధి పయనాన్ని నిర్దేశిస్తోంది. ఇది ఆర్థిక స్వావలంబనను మాత్రమే కాదు.. జాతీయ గౌరవాన్ని, సాంస్కృతిక గుర్తింపును ఇనుమడింపజేస్తోంది. స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలనే భావన, తద్వారా జాతీయ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాలన్న ఆకాంక్ష ఈ మధ్య కాలంలో పెరుగుతోంది. ఆర్థిక వ్యవస్థ బలోపేతం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలిపే కార్యక్రమంలో అనేక స్థానిక పరిశ్రమలు నిరంతరం పనిచేస్తున్నాయి.భారత్ పరిశ్రమకు నిదర్శనంగా నిలిచే పతంజలి.. ఈ విషయంలో ఎంతో ముందడుగు వేసింది. బ్రాండ్ భారత్ ను ప్రమోట్ చేయడంలో ఎంతో ముందుంది. భారత్ ఆత్మ అయిన ఆయుర్వేదాన్ని ప్రపంచ దేశాలకు పెద్ద ఎత్తున తీసుకెళ్తోంది. స్వదేశీ పారిశ్రామికోద్యమంలో ప్రధానమైన 'మేడ్ ఇన్ ఇండియా ను పతంజలి తమ కోర్ బిజినెస్ ప్రిన్సిపల్‌గా పాటిస్తోంది. ప్రపంచానికి ఆయుర్వేదాన్ని అందించిన భారత్ నుంచి ఆ బ్రాండ్ తెలిసేలా పతంజలి.. ఆయుర్వేద, సహజ ఉత్పత్తులైన సబ్బులు, నూనెలు, ఔషధాలు, ఇతర ఆహార పదార్థాలను ఇంటింటికీ చేరుస్తోంది. గడచిన 15 ఏళ్లలో పతంజలిని ప్రతి ఇంటిలో ఉపయోగించే పేరుగా మలిచి అసలైన అర్థం చెప్పింది.అంతేకాదు.. వందేళ్లకు పైగా భారత్ ఇండస్ట్రీకి చిరునామాగా నిలిచిన టాటా గ్రూప్, రిలయన్స్ జియో, అమూల్ డైయిరీ వంటివి కూడా భారత్‌లోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా పేరున్న ప్రొడక్టులు. బ్రాండ్ స్వదేశీ అన్నదాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఎక్కువగా ప్రోత్సహిస్తున్నారు. ఎక్కువగా స్వదేశీ ఉత్పత్తులు వాడమని ఆయన తరుచుగా చెబుతూనే ఉన్నారు. 2020 లోని ఓ ప్రసంగంలో స్వదేశీని ప్రచారం చేయడం అనేది మన మంత్రం కావాలి. మన ఉత్పత్తులను ఉపయోగించాలి. అదే ఆత్మనిర్భర భారత్‌కు అసలైన పునాది " అని ఆయన స్పష్టంగా చెప్పారు. రసాయన రహిత వ్యవసాయాన్ని చేపట్టాలని ఆయన తరచుగా చెబుతున్నారు. ఇది స్వావంలబంనలో ఓ భాగమన్నారు. ఈ నినాదం కేవలం ఆర్థిక బలోపేతానికి ఇచ్చింది మాత్రమే కాదు. సమాజిక, పర్యావరణ అంశాలను కూడా దృష్టిలో ఉంచుకుని ప్రధాని ఆ పిలుపునిచ్చారు.ఇటీవల అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుంటే స్వదేశీ ఆవశ్యకత మనకు అర్థం అవుతుంది. ఇది దిగుమతులపై పడుతున్న భారాన్ని తగ్గించడమే కాదు. మన స్థానిక రైతులు, కుటీర పరిశ్రమలు, కళాకారులకు చాలా ప్రోత్సాహాన్నిస్తుంది. స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించాలని ఇప్పటికే మొదలైన ఆలోచన మరింత బలోపేతం కావాలిసిన అవసరం ఉంది . స్వదేశీ ఉద్యమం కొనుగోలుకు సంబంధించిన నిర్ణయం మాత్రమే కాదు.. జాతి నిర్మాణానికి సంబంధించిన ఓ ముందడుగు. మేక్ ఇన్ ఇండియాతో, డిజిటలైజేషన్, సాంకేతిక పురోగతి అనేక రంగాలలో కూడా కనిపించింది. ఎలక్ట్రానిక్స్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో స్వావలంబన పెరిగింది. మొబైల్ తయారీలో భారతదేశం అగ్ర దేశంగా మారింది. ఆపిల్, శాంసంగ్ సహా అనేక ఇతర ప్రపంచ కంపెనీలు భారతదేశంలో మొబైల్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేశాయి. 2014లో, భారతదేశంలో కేవలం 2 యూనిట్లు మాత్రమే ఉత్పత్తి చేసేవి. ఇది 2020 నాటికి 200 కంటే ఎక్కువ యూనిట్లకు పెరిగింది.మేక్ ఇన్ ఇండియా రక్షణ రంగంలో స్వావలంబనను ప్రోత్సహించింది. భారతీయ కంపెనీలు ఇప్పుడు సైనిక పరికరాలు, ఆయుధాల ఉత్పత్తికి పెద్ద ఎత్తున సహకరిస్తున్నాయి. రక్షణ రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని ప్రభుత్వం 74 శాతానికి పెంచింది. తేలికపాటి యుద్ధ విమానం 'తేజస్' సహా అనేక స్వదేశీ రక్షణ పరికరాల ఉత్పత్తి ఈ చొరవలో ముఖ్యమైన భాగం.మేక్ ఇన్ ఇండియా ఇతర ప్రధాన విజయాలు 2023-24లో రూ. 1.55 లక్షల కోట్ల విలువైన ఖాదీ విక్రయాలు పీఎల్‌ఐ పథకం కింద రూ.1.28 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇది 8.5 లక్షలకు పైగా ఉద్యోగాలను సృష్టించింది. 4 లక్షల కోట్లకు పైగా ఎగుమతులు పెరిగాయి. 2020లో టాయ్‌ల కోసం జాతీయ కార్యాచరణ ప్రణాళికను అమలు చేసినప్పటి నుంచి ఎగుమతులు 239 శాతం పెరిగాయి.

## గోడ కూలుతుందని ఎవరూ...

మాట్లాడారు. ఈ దురదృష్టకర సంఘటనలో ఏడుగురు మరణించారని, వారిలో నలుగురు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారని ఆమె తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చందనోత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో వస్తారని ముందుగానే అంచనా వేసి, అందుకు తగిన ఏర్పాట్లు చేశామని, తాను కూడా రెండు రోజుల క్రితం ఏర్పాట్లను పరిశీలించానని అనిత చెప్పారు. "ఇది ఊహించని ఘటన. గోడ కూలుతుందని ఎవరూ ఊహించలేరు. అర్ధరాత్రి వర్షం పడుతున్న సమయంలో మేం కూడా ఇక్కడే ఉన్నాం, దర్శనం చేసుకుని బయటకు వచ్చాక ప్రమాదం గురించి తెలిసింది. వెంటనే ఇక్కడికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నాం. సహాయక చర్యల్లో ఎలాంటి జాప్యం జరగలేదు" అని తెలిపారు. గోడ కూలిన ఘటనకు దారితీసిన కారణాలపై సమగ్ర విచారణ జరుపుతామని హోంమంత్రి స్పష్టం చేశారు. కూలిన గోడ నిర్మాణం ఎప్పుడు జరిగింది? కాంట్రాక్టర్ ఎవరు? నిర్మాణంలో నాణ్యతా లోపాలున్నాయా? అనే కోణాల్లో దర్యాప్తు ఉంటుందన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని, విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. మరోవైపు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింహాచలం ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. గోడ కూలిన ఘటనపై లోతైన విచారణ జరిపేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించారు. అంతేకాకుండా, బాధితుల కుటుంబాల్లో అర్హులైన వారికి దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగావకాశాలు కల్పించాలని సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

## సింహాచలం అప్పన్నస్వామి చందనోత్సవంలో...

పేర్కొంటున్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. అక్షయ తృతీయ సందర్భంగా సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం ఆ తర్వాత స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరు చేసి.. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు జరిపారు. వైదిక కార్యక్రమాల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు నిజరూప దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు. అనంతరం ప్రభుత్వం తరఫున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున అధికారులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆ తర్వాత భక్తులకు స్వామివారి దర్శనాలు కల్పించారు.

## సింహాచలం దుర్ఘటనపై...

గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించినట్టు తెలిపారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్టు చంద్రబాబు వివరించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు.

**సింహాచలం మృతులకు రూ. 25 లక్షల పరిహారం**

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రూ. 300 టికెట్ కౌంటర్ వద్ద గోడ కూలి మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 25 లక్షల పరిహారం ప్రకటించింది. గాయపడిన వారికి రూ. 3 లక్షల చొప్పున అందించనున్నట్టు తెలిపింది. గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రులు, ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిహారం అందజేయాలని ఆదేశించారు. అలాగే, బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగం కల్పించాలని సూచించారు. టెలికాన్ఫరెన్స్‌లో మంత్రులు అనిత, డోలా బాల వీరాంజనేయస్వామి, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవస్థాన అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రమాదం జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయంపై వివరాలు అడిగి తెలుసుకున్న చంద్రబాబు ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆదేశించారు.

**సింహాచలం ఘటన దురదృష్టకరం: డిప్యూటీ సీఎం పవన్**

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతిచెందిన దుర్ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన దురదృష్టకరమన్న జనసేనాని... మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని, అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అందరూ ధైర్యంగా ఉండాలని కోరారు. అనంతరం ఆయన ఈ ఘటన గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. హోంమంత్రి అనిత ఘటనాస్థలిలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అటు సీఎం చంద్రబాబు కూడా ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటన తనను తీవ్రంగా కలిచి వేసిందన్నారు.

## ఏడాది పాలనలోనే...

కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సింహాచలంలో గోడ కూలిపోయి ఏడుగురు చనిపోయారు. ఒకే కుటుంబానిఇకి చెందిన నలుగురు చనిపోయారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. వైకుంఠ ఏకాదశి నాడు కూడా ఇలాగే చేశారు. నాడు తిరుపతిలో జరిగిన తోపులాటలో ఆరుగురు చనిపోయారు. చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో ఈ ప్రభుత్వానికి తెలీదా? లక్షల మంది భక్తులు వస్తారని తెలిసి కూడా నిర్లక్ష్యం వహించారు. కనీస సౌకర్యాలు కూడా లేవని భక్తులు చెబుతున్నారు. ఆరు రోజుల కిందట గోడ కట్టడం మొదలు పెట్టారు. రెండురోజుల కిందట పూర్తిచేశారు. పదడుగల ఎత్తు.. డెబ్బై అడుగుల పొడవుతో గోడ కట్టారు. కనీసం ఎటువంటి టెండర్లు లేకుండా ఈ గోడ పనిపూర్తిచేశారు. దాదాపుగా సంవత్సరం అయ్యింది. చంద్రబాబు అధికారంలోకి వచ్చి. చందనోత్సవం ఎప్పుడు జరుగుతుందో చంద్రబాబుకి తెలియదా? జరుగుతుందని తెలిసి కూడా ముందే గోడ కట్టే కార్యక్రమం చేపట్టలేపోయారు? ముందస్తు ఏర్పాట్లపై ఎందుకు జాగ్రత్తలు తీసుకోలేదు. మంత్రుల కమిటీ ఏం చేసింది? కాంక్రీట్ గోడతో కట్టాల్సిన చోట... ప్లేయాస్ ఇటుకలతో నిర్మించారు. కనీసం నాణ్యంగా ఆ గోడను ఎందుకు నిర్మించలేకపోయారు. వర్షం పడిందని తెలుసు.. చందనోత్సవం సందర్భంగా ప్రతిసారి వర్షం పడుతుందని తెలుసు. అయినా రెండు రోజుల కిందట కట్టిన ఆ గోడపక్కనే క్యూలైన్ పెట్టారు. చంద్రబాబు ఏడాది పాలనో దారుణాలు చూడాల్సి వస్తోంది. రాజకీయాలకోసం తిరుమల లడ్డూ ప్రసాదంపై తప్పుడు ప్రచారం చేశారు. తొక్కిసలాట ఘటనలో ఏడుగురిని బలిగొన్నారు. తిరుమల గోశాలలో గోవులు కూడా చనిపోయాయి. కాశినాయన గుడిఇని బుల్డోజర్లతో కూల్చేశారు. శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకూర్మం ఆలయంలో తాబేళ్లు మృతిచెందాయిఇ. అంతకు ముందు గోదావరి పుష్కరాల్లో 29మందిని బలిగొన్నారు. ఇన్ని జరుగుతున్నా చర్యలు లేవు. ఎందుకంటే అన్నింటిలోనూ చంద్రబాబే దోషి. అందుకే డైవవర్షన్ పాలిటిక్స్ చేస్తారు. ఈఘటనలోనూ నిందను మాపైకి నెట్టే యత్నం చేశారు. కానీ వాళ్లహయాంలో అదీ రెండు రోజుల కిందటే ఆ గోడ కట్టిందనిఇ తేలింది. అయినా చంద్రబాబులో ఎక్కడా పశ్చాత్తాపం కనిపించడంలేదు. ప్రభుత్వం అంటే ప్రజలకు భరోసా ఇచ్చేదిగా ఉండాలి. మొక్కుబడిగా రూ. 25లక్షల పరిహారం ప్రకటిఇంచారు. జగన్ వస్తున్నాడనే ఈ ప్రకటన చేశారు. ప్రభుత్వం తప్పిదం కాబట్టి పరిహారం పెంచి ఇవ్వాలి. మా ప్రభుత్వంలో ఇలాంటి ప్రమాదాలు జరిగితే.. బాధ్యతగా అధిక పరిహారం చెల్లించాం. ఈ బాధిత కుటుంబాలకు కూడా మా ప్రభుత్వం వచ్చాక ఆ పని తప్పకుండా చేస్తాం అని వైఎస్ జగన్ ప్రకటించారు. కానీ బాధ్యులపైన కఠిన చర్యలు తీసుకుంటేనే ఇలాంటివి పునరావృతం కావని చంద్రబాబుకి వైఎస్ జగన్ హితవు పలికారు.

## మే 4 న ప్రశాంత వాతావరణంలో నీట్ - 2025 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయండి

### పరీక్షలకు హాజరు కానున్న 710 మంది విద్యార్థులు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 30: మే 4న జరగనున్న నీట్ - 2025 ప్రవేశ పరీక్షల నిర్వహణకు జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేసి విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో నీట్ %-% 2025 ప్రవేశ పరీక్షల నిర్వహణ పై రెవెన్యూ, పోలీస్, విద్య, వైద్య, అగ్నిమాపక శాఖ, ఆర్టీసి, ఇతర సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి మణికంఠ చందోలు,జేసి జి.విద్యాధరి లతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంబిబిఎస్, బిడిఎస్, బిఏఎంఎస్, బిహెచ్ఎంఎస్ వంటి మెడికల్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో ప్రవేశాల కొరకు %టీూూ (National Testing Agency) నిర్వహిస్తున్న NEET (National Eligibility cum Entrance Test) పరీక్షలు జిల్లా కేంద్రంలోని పివికేఎన్ డిగ్రీ కళాశాల నందు (432 మంది) మరియు సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాల(278మంది) ల్లో మే 4న ఆదివారం మద్యాహ్నం 2.00 గం.ల నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ పరీక్షల నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద, ప్రశ్నా పత్రాలు భద్రపరచే ప్రదేశాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేయాలని పోలీస్ ఎస్కార్ట్ ల సహాయంతో ప్రశ్నా పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని, జనరేటర్ లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను, పరీక్షా సెంటర్లకు నిర్దేశించిన ప్రాంతం అవతల విద్యార్థుల తల్లిదండ్రులు వేచి ఉండడానికి షామియానా, నీటి వసతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షలకు హాజరగు విద్యార్థులు సరియైన సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్షా హాల్ లో సిసి కె మెరాలు ఏర్పాటు చేయాలని, విభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్ లు ఏర్పాటు చేయాలని, అత్యవసర వైద్య సేవ నిమిత్తం అంబులెన్స్, ఫైర్ ఇంజిన్ ఏర్పాటు ఉండాలన్నారు. పరీక్షా హాలులోకి ఇన్విజిలేటర్లు, విద్యార్థులు మొబైలు ఫోన్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదన్నారు. మొబైలు ఫోన్ లను భద్రపరచేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం లో రెవెన్యూ తరపున, పోలీస్ తరపున ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సీటింగ్ అరేంజ్మెంట్ లు పకడ్బందీగా చేయాలని, లైట్ లు, ఫ్యాన్ లు సౌకర్యం ఉండేలా చూడాలన్నారు. ఎస్ పి మాట్లాడుతూ ప్రశ్నా పత్రాలను ఆర్మ్డ్ పోలీస్ లతో కూడిన ఎస్కార్ట్ తో పరీక్షా కేంద్రాలకు తరలించాలని, దీన్ని పూర్తి స్థాయిలో వీడియో గ్రఫీ, ఫోటోగ్రఫీ చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద వాహనాల పార్కింగ్ కు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ జామ్ నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశానికి డిఆర్ఓ కె.మోహన్ కుమార్, డిఈఓ వరలక్ష్మి, చిత్తూరు ఆర్డిఓ శ్రీనివాసులు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## సనాతన ధర్మ పరిరక్షణ...



అన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో జగన్‌పై సీఎం చంద్రబాబు అబద్ధపు ప్రచారం చేసినప్పటి నుంచి స్వామివారు కన్నెర్ర చేసినట్టు ఉందని ఆరోపించారు. ఆ తర్వాతనే వరుస ఘటనలు భయపెడుతున్నాయని అన్నారు. వైకుంఠ ఏకాదశి టికెట్ల కోసం జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోవడం, 40 మంది వరకు గాయపడడం... టీటీడీ గోశాలలో వందకు పైగా గోవులు మృతిచెందడం, శ్రీకుడుమంలో తాబేళ్ల మృత్యువాత పడడం వాటిని ఈఓ కార్యాలయం వెనుక కాల్చివేయడం ఇలా వరుస ఘటనలు చోటుచేసుకున్నాయని ఆమె విమర్శించారు. తిరుమల కొండపై మందు, ఎగ్ బిర్యానీలు దొరకడం కలకలం సృష్టించిందన్నారు. ఈరోజు సింహాచలం గోడ కూలి ఏడుగురు భక్తులు చనిపోయారని, 20 రోజుల కింద కట్టిన గోడ ఎలా కూలిపోయిందని శ్యామల ప్రశ్నించారు. కూటమి నేతల కాసుల కక్కుర్తితోనే గోడ కూలిందని ఆరోపించారు. ఈరోజు కూటమి ప్రభుత్వం నిజస్వరూపం ప్రజలకు అర్థమైందని విమర్శించారు.

## స్త్రీ జన్మను అపవిత్రం...



నిర్వహించడం ద్వారా పవిత్రమైన స్త్రీ జాతిని అవమానిస్తున్నారని నారాయణ ఆరోపించారు. "అందాల పోటీ అంటే స్త్రీలను నడిరోడ్డు మీద వేలం వేయడం కాదా? ఇది సరైన పద్ధతి కాదు. ఇలాంటి పోటీలు నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి లేదు" అని ఆయన తీవ్రంగా విమర్శించారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.25 కోట్లు ఖర్చు చేస్తున్నారని చెప్పడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వాలు మహిళలను స్వయం శక్తితో జీవించేలా ప్రోత్సహించాలని, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని నారాయణ సూచించారు. అందాల పోటీల పేరుతో స్త్రీల గౌరవాన్ని కించపరచడం సరికాదని, ఈ పోటీలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. తన మేనకోడలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి, పది మందికి ఉపాధి కల్పించేందుకు సొంత వ్యాపారం ప్రారంభించడాన్ని ఆయన అభినందించారు. మహిళలు ఇలా స్వయం ఉపాధి వైపు రావడాన్ని ప్రోత్సహించాలే తప్ప, అందాల పోటీలతో వారిని అపవిత్రం చేయకూడదని నారాయణ హితవు పలికారు. తన మేనకోడలు అందాల పోటీలో పాల్గొంటే ఫస్ట్ వస్తుందని... కానీ, అది తప్పు అని అన్నారు.

## పవన్ కల్యాణ్ ఇప్పుడు...

గోడ కూలి ఏడుగురు భక్తులు మరణించడం ప్రభుత్వ వైఫల్యం వల్లే జరిగిందని వైసీపీ నేత, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ దుర్ఘటనకు కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. చందనోత్సవానికి లక్షలాదిగా భక్తులు వస్తారని తెలిసినా, ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయడంలో ఉదాసీనంగా వ్యవహరించిందని వెల్లంపల్లి అన్నారు. నాసిరకం పనుల వల్లే ఈ ప్రమాదం జరిగిందన్నారు. సమీక్షా సమావేశాల్లో పాసుల పంపిణీపై చర్చించారే తప్ప, భక్తుల భద్రత, సౌకర్యాలపై దృష్టి పెట్టలేదని ఆరోపించారు. మంత్రులు అక్కడే ఉన్నా ఏర్పాట్లను పట్టించుకోలేదని, కనీసం టాయిలెట్ సౌకర్యం కూడా కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. గతంలో తిరుపతిలో జరిగిన తొక్కిసలాటను ప్రస్తావిస్తూ, వరుస ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం బాధ్యత తీసుకోవడం లేదని విమర్శించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇప్పుడు ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని డిమాండ్ చేశారు. ఆలయాల్లో జరుగుతున్న అపచారాలపై మాట్లాడాలని కోరారు. ఘటనలపై కమిటీలు వేసి చేతులు దులుపుకోవడం సరికాదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వెల్లంపల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడొద్దని హెచ్చరించారు.

## సింహాచలం ఘటన...




బాధితులందరికీ తన ప్రగాఢ సానుభూతి ఉంటుందన్నారు. ఇదిలా సింహాచలం వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రహరీ గోడ బుధవారం వేకువ జామున కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఎనిమిది మృతి చెందారు. ఈదురుగాలులతో కూడిన వర్షానికి టెంట్ ఎగిరిపడం గోడపై పడింది. రూ.300 ప్రత్యేక దర్శనం టికెట్ కౌంటర్‌కు సమీపంలో గోడ కూలిపోయింది. అక్కడే ఉన్న పలువురిపై కూలడంతో సంఘటనా స్థలంలోనే ఏడుగురు మృతి చెందారు. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై ఏపీ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. విచారణ కమిటీ బాధ్యతలను కలెక్టర్‌కు అప్పగించింది.

## సివిల్ రైట్స్ డే అవగాహన సదస్సు



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 30: శ్రీకాళహస్తి తిరుపతి జిల్లాఎస్పీ హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి మండలం, ఎంపేడు ఈశ్వరయ్య ఎస్టి కాలనీ నందు సివిల్ రైట్స్ డే ని శ్రీకాళహస్తి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ అయిన కె. నరసింహ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించి వారికి గల హక్కుల గురించి, నూతన చట్టాలను గురించి తెలియపరచి వారికి అన్ని ప్రభుత్వ శాఖల నుండి సరైన సహకారం అందుతుందా లేదా అని తెలుసుకోవడం జరిగింది . అలాగే విద్య యొక్క ప్రాధాన్య త ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల, పేదరిక నిర్మూలన కోసం ఏ రకమైన పథకాలను ప్రవేశపెట్టి అమలుపరిస్తుందో తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో శ్రీకాళహస్తి ఎంపీడీవో ఎండి రఫిక్ ఖాన్, శ్రీకాళహస్తి రూల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం రవి నాయక్,శ్రీకాళహస్తి డిప్యూటీ తాసిల్దార్,ఏం పేడుపంచాయతీ సెక్రెటరీ,వీఆర్వో ,మాజీ ఏఎంసి చైర్మన్ తాడిపర్తి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరున్ని దర్శించుకున్న.....
## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ
### విలేజ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కేకే చౌదరి



శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 30: శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మ వార్ల దర్శనార్థమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కేకే చౌదరి విచ్చేశారు.వీరికి తెలుగుదేశంపార్టీ నాయకుడు బాలాజీ రెడ్డి స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం మేధా గురుదక్షిణామూర్తి సన్నిధానం వద్ద శేష వస్త్రంతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటా న్ని,తీర్థప్రసాదాలను అందచేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు బాలాజీ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం సుబ్బయ్య, ఖద్దర్ తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రకృతి' మామిడి తోటను......
## పరిశీలించిన అధికారులు



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 30: అన్నమయ్య జిల్లా పీలేరు జిల్లా ఉద్యాన శాఖాధికారి రవిచంద్ర బాబు,జిల్లా పరిశ్ర మల కార్పొరేషన్ జనరల్ మేనేజర్ కృష్ణా రావు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లోసాగు వుతున్న మామిడి తోటను పరిశీలించా రు. వ్యవసాయ శాఖలో ఏఈవోగా తిరు పతిలో పనిచేస్తున్న కోన గ్రామానికి చెంది న విశ్వనాథ్ తనకున్న 16 ఎకరాల్లో మామిడి తోటనుసాగుచేస్తున్నాడు. గతం లో రసాయనిక పద్ధతుల్లో తోటను సాగు చేయగా ఈ ఏడాది పీలేరుకు చెందిన ప్రముఖ ప్రకృతి వ్యవసాయ నిపుణుడు బోదేషావలి ప్రోత్సాహంతో పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో తన తోటను సాగు చేసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఉద్యాన శాఖాధికారి రవిచంద్ర బాబు, జిల్లా పరి శ్రమల కార్పొ రేషన్ జనరల్ మేనేజర్ కృష్ణారావు పరిశీ లించారు. ప్రస్తుతం తోటలో చేపట్టిన యాజమాన్య పద్ధతులు, వాడుతున్న కషాయాలు,వాటి తయారీ,పిచికారి,అవుతున్న ఖర్చు, రసాయనిక ఎరువు లు, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో గమ నించిన తేడాలు,పెట్టుబడుల ఖర్చు వంటి విషయాలను వారు విశ్వనాథ్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు హెచో సుకుమార్ రెడ్డి, వీహెచ్ఎ అక్రమ్ బాషా,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత వేసవిబడి ప్రారంభం.



హిందూపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 30: హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్ లోగల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల అవరణంలో దాతలు అరుణ - సివి నాగరాజు సౌజన్యంతో నెల రోజుల పాటు నిర్వహించు ఉచిత వేసవిబడులకు ప్రచార పుస్తకాలు సువర్ణ భారతి కళాశాల చైర్మన్ నీలకంఠ రెడ్డి, ఏఓ అనిల్ కుమార్ ముంద్రించి ఇచ్చిన శుభ సందర్భంగా బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యుల చేతుల మీదుగా ప్రచార పుస్తకాలావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ ఉచిత వేసవి బడులు చిన్నారులకు ఆనంద నిలయాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. వేసవి సెలవులు వృధా కాకుండా ,సెల్ఫోన్లకు విద్యార్థులు బానిసలు కాకుండా నెల రోజులు పాటు ఆటపాటలతో వివిధ అంశాలపై తర్ఫీదు ఇచ్చే కార్యక్రమం నెలకొల్పడం ఈ ప్రాంతవాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. తోటి పాత్రికేయుడు కె. మాళప్ప ఇటువంటి సమాజ సేవా కార్యక్రమాలు చేయడం మా వంతుగా తోడ్పాటు అందిస్తూ అభినందిస్తున్నామని తెలిపారు. గురువారము నుండి ప్రారంభం కానున్న 27 వ సంవత్సరం వేసవి బడిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ మరియు ఎలెక్ట్రానిక్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# సిహెచ్ఓ లతీఫ్ ఖాన్ సేవలు అజరామరం
## పదవీ విరమణ సభలో వక్తలు





శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 30: కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండల ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో గత ఆరేళ్లనుండీ సిహెచ్ఓ గా విధులు నిర్వహిస్తూ అనన్యమైన సేవలు అందించిన లతీఫ్ ఖాన్ పలువురు వక్తలు అభినందించారు. శాంతిపురం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 2019 జూలైలో విధులలో చేరిన లతీఫ్ ఖాన్ తన 36 సంవత్సరాల ఇది నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించారని మండల వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. అజాతశత్రువుగా నెమ్మ దస్తుడిగా అందరితో కలివిడిగా ఉంటూ తన పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. మరోవైద్యాధికారి డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ సౌమ్యుడైన సిహెచ్ఓ లతీఫ్ ఖాన్ పనిపట్ల అంకితభావంతో పనిచేసేవారని పర్యావరణ ప్రేమికుడని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఆయన విధులు చేరినప్పటి నుంచి మొక్కలను పెంచి ఆరోగ్యానికి మొక్కలు ప్రాణాధారం అని పరోక్షంగా తెలిపిన వ్యక్తి అని అన్నారు. సూపర్వైజర్ కోదండపాణి మాట్లాడుతూ 1989లో అనంతపురం జిల్లాలో చిలమత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులలో చేరిన సిహెచ్ఓ అతీఫ్ ఖాన్ హెల్త్ అసిస్టెంట్ గా 2005 వరకు 16 సంవత్సరాల 10 నెలలు అవిశ్రాంతంగా విధులు నిర్వహించారని అన్నారు అనంతరం హెల్త్ సూపర్వైజర్ గా టీబి డిపార్ట్మెంట్లో 2009 వరకు నాలుగు సంవత్సరాలు ఎంపీహెచ్వో గా విధులు నిర్వహించారన్నారు. అనంతరం సిహెచ్ఓ గా కర్నూలు జిల్లా దొర్నిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాధ్యతలు స్వీకరించి అక్కడి నుంచి శాంతిపురంకు బదిలీ అయ్యారని 2019 నుండి ఇప్పటివరకు వివాదరహితుడుగా ఉంటూ అజరామర సేవలు అందించారని తెలిపారు. చివరగా సిహెచ్ఓ లతీఫ్ ఖాన్ మాట్లాడుతూ 1989 నుంచి ఇప్పటివరకు తన విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ ఎంతో సహకరించారని కుప్పం ప్రాంతంలో శాంతిపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది తోపాటు ప్రజలు అత్యంత సున్నితమైన మనస్తత్వం కలిగిన వారని అన్నారు. కరోనా సమయంలో ప్రతి ఒక్కరూ అకుంఠిత దీక్షతో విధులు నిర్వహించి తనకు సహకరించారని, తన సహచర సిబ్బంది వైద్య వృత్తి పట్ల అంకితభావం కలిగిన వారని పేర్కొన్నారు. తన కుటుంబ సభ్యులు ఏనాడు విధులలో ఆటంకం కలిగించలేదని ఇద్దరు కుమారులు పై చదువులు చదివి వృత్తిరీత్యా ఉద్యోగాలలో స్థిరపడ్డారని అన్నారు. వైద్యాధికారులు, సహచర సిబ్బంది తన పట్ల అభిమానం చూపించే వారని వారి ఆత్మీయతను జీవితాంతం మరచిపోనని తెలిపారు. అనంతపురం ప్రజలను వదిలి వెళ్లాలంటే మనసొప్పడం లేదని భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం వైద్య సిబ్బంది సిహెచ్ఓ లతీఫ్ ఖాన్ దంపతులను దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ ప్రసాద్, సూపర్వైజర్లు కోదండపాణి, శశికళ, యూడీసీలు సూర్యప్రకాష్, రమేష్, సురేష్, స్టాఫ్ నర్సులు దేవి కళ్యాణి, రాధ, ఫార్మసిస్ట్ మంజుల, ల్యాబ్ టెక్నీషియన్ శంషాద్, ఎమ్మెల్ హెచ్పీలు ఏఎన్ఎంలు ఆశాలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా మహాత్మా బసవ జయంతి ఉత్సవాలు





శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 30: కుప్పంనియోజకవర్గంలోని శాంతిపురం, గుడిపల్లి,రామకుప్పం,కుప్పంమండలా ల్లో బుధవారం 891వ మహాత్మ బసవ జయంతి పురస్కరించుకొని వీరశైవ లింగాయ జంగమ కుటుంబ సభ్యులు కుప్పం పాతపేట శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం ఆవరణము నందు ఉదయం 9 గంటలకు స్వామివారికి అభిషేకం నిర్వ హించి,వీర శైవ వేష దారణ తో బానవేడు కల తో మంగళవాయిద్యం తొ అత్యంత వైభవంగా,సుమారు 2000 మంది ప్రజల తో శ్రీ బసవస్వర ఉత్సవం ఊరేగింపు నిర్వహించి అన్నదాన కార్య క్రమం నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం తి.తే.దే. పాలక మండల సభ్యులు వైద్యం శ్యాంతారామ్, బీ.ఎం. కే.రవిచంద్ర,కుప్పం జనసేన కన్వీనర్ బీ.నరేష్,వీరశైవ లింగాయత్ జంగమ సేవా సంఘం నాలుగు మండలాల అధ్యక్షులు ప్రసన్న కుమార్,బి బసవ రాజు,ఆర్ వీరశేఖరయ్య,ఎంఏ నిజలింగ ప్ప,మరియు వీరశైవాలిగాయత్ నాయకు లు కులస్థులు,ఎస్.బసవరాజు, శివన్న, ప్రకాష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలారెడ్డిని......
# గృహనిర్బంధం చేయడం అన్యాయం



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 30: అన్నమయ్య జిల్లా, పీలేరు: ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షురా లు వై.ఎస్. షర్మిలారెడ్డిని గన్నవరం, విజ యవాడలోని ఆమె నివాసంలో గృహ నిర్బంధం చేయడం తీవ్రంగా ఖండిస్తున్న ట్లు ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షు లు మద్దెల.అమృత్ తేజ తెలిపారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ, ఒక మహిళా నేతను నేరస్తురాలిలా ముట్టడించడం,గృహ నిర్బంధం చేయడం సమాజపరంగా, ప్రజాస్వామ్య పరంగా తీవ్ర అభ్యంతరకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని కోసం 2015 అక్టోబర్ 22న ఉద్దండరాయు నిపాలెం గ్రామంలోనే ప్రధాని నరేంద్ర మోడీ భూమిపూజ నిర్వహించిన విషయం గుర్తుచేశారు.కానీ 2019%-% 20 24 మధ్య కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ "మూడు రాజధానుల నాటకం" ద్వారా ప్రజల్లో అయోమయం రేపిందని, ఇప్పుడు 2025 మే 2న మళ్ళీ అదే ప్రదేశంలో రెండోసారి భూమిపూజ చేస్తున్న ప్రధాని మోడీ,ఆర్థిక, రాజకీయం గా ఆంధ్ర ప్రజలతో ఎన్డీఏ ప్రభుత్వం ఎలా ఆటలాడుతోందో స్పష్టం అవుతోందని విమర్శించారు.భాజపా,తెలుగుదేశం, జనసేన ప్రభుత్వాలు తీసుకుంటున్న ద్వంద్వ ధోరణులను అమృత్ తేజ ప్రశ్నించారు. కాంగ్రెసు నేతలపై సినీ నటుడు, రాజకీయ నాయకుడు పవన్ కళ్యాణ్ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలు తగదని ఆయన వ్యాఖ్యానించారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ పార్టీని దూషించటం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. దూషించాల్సింది కాంగ్రెస్ కాదు, పెహల్గాం ఉగ్రదాడికి బాధ్యులైన ఉగ్రవాదులను ఇప్పటివరకు పట్టుకోలేని ప్రధాని మోడీని పవన్ కళ్యాణ్ ప్రశ్నించా లి అని అన్నారు.ప్రజలకు హామీ ఇచ్చిన "సూపర్ సిక్స్" పథకాల అమలులో విఫ లమైన సంకీర్ణ ప్రభుత్వం, ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో శాంతి,అభివృద్ధి, ధర్మ నిరపేక్షత ఉండగా, ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం మాత్రం ప్రజాస్వా మ్య వ్యవస్థను,లౌకిక విలువలను అప హాస్యం చేసేలా పనిచేస్తోందని తెలిపారు.

## పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిళా రెడ్డి గృహనిర్బంధం చేయడం ....
# ప్రతిపక్షాలు గొంతు నొక్కడమే తలపా దామోదరం రెడ్డి

శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 30:ల శ్రీకాళహస్తి ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి హౌస్ అరెస్ట్ చేశారు. ఉద్దండరాయు ని పాలెంలో బుధవారం షర్మిల రెడ్డి పర్య టించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే పీసీసీ అధ్యక్షురాలి నివాసం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. 2015లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్దండ రాయుని పాలెం వద్ద శంకుస్థాపన చేశారు.ఈ క్రమంలో ఈ ప్రాంతంలో పర్య టించాలని షర్మిల రెడ్డి నిర్ణయించగా అందుకు పోలీసులు ఆంక్షలు విధించారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి అప్రజాస్వామిక చర్యలు ప్రజా స్వామిక దేశంలో చెల్లవని అమరావతి రాజధాని లో అసలు ఏం జరుగుతుందో ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ప్రభుత్వాలకు, ప్రతిపక్షాలకు ఎంతైనా అవసరం ఉందని కావున ఇటువంటి గృహనిర్బంధాలను కలుగజేసి ప్రజలను అయోమయంలోకి ప్రభుత్వాలు నెట్టి వేస్తున్నాయి అని కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళలా ప్రజల వైపు పోరాటం చేస్తుందని ఇటువంటి చర్యలు సరికావని తెలియజేశారు.



## మహిళల ఆర్థిక అభివృద్ధి సీఎం లక్ష్యం..
### కడాపిడి వికాస్ మరమ్మత్
### ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి ఎస్ మునిరత్నం




కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 30: మహిళలఆర్థిక అభివృద్ధి సీఎం చంద్ర బాబు నాయుడు లక్ష్యం అని ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం పేర్కొన్నారు. బుధవారం కుప్పం మండల కార్యాలయం లో కడాపిడి వికాస్ మరమ్మత్ ఆధ్వర్యం లో ఫ్రంట్ టైర్ మార్కెట్స్ ద్వారా శిక్షణకు ఎంపికైన మహిళలకు శిక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళల కు అభివృద్ధి చేయడమే సీఎం చంద్ర బాబు లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నారు అన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తేవాలనేది సీఎం ఆశయమ న్నారు.మహిళలు డిజిటల్ పై అవగాహన పెంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ మాట్లాడుతూ మహిళల ను ఆర్థికంగా పైకి తెచ్చేందుకే ఫ్రంటర్ మార్కెట్ సంస్థతో కడ ఒప్పందం చేసు కుందని ఆయన తెలిపారు. మహిళలు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసు కుని ఆర్థికంగా అభివృద్ధి చెందిందుకు కృషి చేయాలని సూచించారు. కార్య క్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారామ్,మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, జనసేన నేత నరేష్, క్లస్టర్ ఇంచార్జ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
### "ప్రజా దర్బార్" లో శాసన సభ్యులు నల్లారి



పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 30: అన్నమయ్య జిల్లా పీలేరు ప్రజా సమస్యలతో పాటు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తల సమస్యలు కూడా పరిష్కార మార్గం చూపించి కృషి చేస్తామని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వాల్మీకిపురం వ్యవసాయ రైతు మార్కెట్ యార్డు కార్యాలయంలో మండల ఉన్నతాధికారులు, కూటమి కార్యకర్తలతో పాటు ప్రజలతో పాల్గొని "ప్రజా దర్బార్" కార్యక్రమం నిర్వహించి ప్రజా సమస్యలపై దృష్టి సారించారు.ఆయన మాట్లాడుతూ తన దృష్టికి సమస్యలు రాకుండా సమస్యల్ని పరిష్కరించి, పరిష్కార మార్గం చూపించాలని పలు మండల శాఖ ఉన్నతాధికారులను ఆయన సూచించారు.వాల్మీకిపురం తో పాటు పీలేరు నియోజకవర్గంలో ఆరు మండలాల్లో ఉన్న అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తహసీల్దార్లతో చర్చించడం జరిగిందని ఆయన తెలియ జేశారు.అలాగే వాల్మీకిపురం పట్టణంలోని శ్రీ పట్టాభిరామ స్వామి ఆలయం, తరిగొండ లోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాల్లో ప్రతి సంవత్సరం ఘనంగా బ్రహ్మోత్సవాలు జరపడానికి తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు తో సంప్రదించి చర్యలు తీసుకుంటానని ఆయన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు, మండల శాఖ ఉన్నతాధికారులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## (రావి మరియు వేపచెట్టు) ....
## కళ్యాణ మహోత్సవం



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్ ఏప్రిల్ 30: వెదురు కుప్పం మండలం దామర కుప్పం (రైస్ మిల్) గ్రామంలో శ్రీమహాలక్ష్మి, శ్రీ మహావిష్ణు స్వరూపమైన (రావి మరియు వేపచెట్టు) కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ హేమ శేఖర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

## నా సక్సెస్ క్రెడిట్ అంతా....
## ఆమెకే ఇస్తాను: హీరో అజిత్



ఢిల్లీ, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 30: నా సక్సెస్ క్రెడిట్ అంతా ఆమెకే ఇస్తాను: హీరో అజిత్ కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ ఇటీవల పద్మభూషణ్ అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమం లో ఆయన మీడియాతో మాట్లాడుతూ భార్యపై ప్రశంసలు కురిపించారు. 'నేను ఈ స్థాయిలో ఉండడానికి నా భార్య షాలినినే కారణం. ఆమె నా కోసం ఎన్నో త్యాగాలు చేసింది. ప్రతి పనిలోనూ నాకు తోడుంటుంది. ఒక్కోసారి నేను సరైన నిర్ణయాలు తీసుకోకపోయినా ఆమె అండగా నిలిచింది. నా జీవితంలో సాధించిన సక్సెస్ క్రెడిట్ అంతా ఆమెకే ఇస్తాను' అని చెప్పుకొచ్చారు.

## ఎవరు అధైర్య పడకండి కార్యకర్తకు ....
# నేను అండగా ఉంటా
### మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి



ఎస్సార్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 30: ఎస్ ఆర్ పురం మండలం 49 కొత్తపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు స్కైలా (జయ చంద్ర రెడ్డి) నూతన గృహప్రవేశానికి మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన గృహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ నూతన గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులే నా బలమని ఎవరు అధైర్య పడకండి అని ప్రతి కార్యకర్తకు నాయకులకు వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత జగనన్న, నేను అండగా ఉంటానని భరోసా కల్పించారు. గ్రామాల్లో విభేదాలను వ్యక్తిగత కక్షలును దూరం పెట్టి వైఎస్ఆర్సిపిపార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐక్యమత్యంతో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలని ఎదుర్కోనాలన్నారు. అనంతరం వైసిపి సీనియర్ నాయకుడు స్కైలా మాజీ డిప్యూటీ సీఎం ఘనంగా సత్కరించి జ్ఞాపకం అందజేశారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గురవారెడ్డి, మండల కన్వీనర్ మణి, ఎంపీపీ సరిత జనార్ధన్, జిల్లా క్రియాశీలక కార్యదర్శి విజయబాబు, కొత్తపల్లి వైసీపీ యువ నాయకుడు సాము, ఎంపీటీసీ కోటిరెడ్డి బాబు, మాజీ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ గోవిందరెడ్డి, కో ఆప్షన్ నెంబర్ యేసయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలప్ప, యువ నాయకులు యుగంధర్ రెడ్డి, సుధా,సర్పంచ్ల సంఘ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి, నాయకులు బాబు ,అమృత రాజ్, శేషాద్రి, మణి, అమాసయ్య, భూపతి రెడ్డి, అశోక్, చంద్రశేఖర్ రెడ్డి, బాలాజీ, ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 'పది' ఫలితాలలో స్టార్ చిల్డ్రన్ స్కూల్ ...
# విద్యార్థుల అద్భుత ప్రతిభ



పాల్వంచ,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 30: స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ మరోసారి తన నాణ్యత గల విద్యా ప్రమాణాలను నిరూపించు కుంది. బుధవారం ప్రకటించిన పదవ తరగతి వార్షిక ఫలితాలలో పరీక్షకు హాజరు అయిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ జి భాస్కరరావు, ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసినారు. సాధారణ విద్యార్థులతో సాధించిన ఈ విజయం పాఠశాల స్థాయిని మరింత ఇనుమడింప చేసిందని పేర్కొన్నారు. టీచర్ల నిబద్ధత, విద్యార్థుల బాధ్యతాయుత ఆచరణ, సానుకూలమైన స్కూలు వాతావరణం ఈ విజయానికి కారణాలని తెలియజేసినారు. అనంతరం విద్యార్థులను అభినందిస్తూ ఈ విజయం వారి ప్రయాణానికి ఆరంభం మాత్రమేనని వారి ముందు అనంతమైన ఆకాశం ఉన్నదని వారి ఆశయాలు ఆలోచనలు ఆకాశాన్ని తాకేలా ఉండాలని లక్ష్య సాధనలో ఎదురయ్యే సవాళ్లను ఆటంకాలను అధిగమించి ముందుకు సాగి విజయాన్ని సాధించాలని అలసత్వం వహించరాదని కోరినారు. ఇంతటిస్ఫూర్తిదాయకమైన విజయానికి కారకులైన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జి స్వరూప రాణి, జి రమాదేవి, గీత, ఝూన్సీ, స్వాతి మహేశ్వరి, ప్రశాంతి, సత్య ప్రసాద్ మరియు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి...
# విశేష పూజలు



కల్లూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 30: పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి విశేష పూజ నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపి నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి గావించారు.ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమార్ ఆచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయదారులుగా కల్లూరు వాస్తవ్యులు పూల సిద్దయ్య కుటుంబ సభ్యులు స్వామి వారికి అభిషేక పూజ కార్యక్రమం నిర్వహించారు పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.



## రంగనాథం రెడ్డి చిత్రపటానికి ....
# నివాళులర్పించిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి
### రంగనాథన్ రెడ్డి లేని లోటు పార్టీకి తీవ్ర బాధాకరం -మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ఎస్ఆర్ పురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 30: రంగనాథం రెడ్డి లేకపోవడం చాలా బాధాకరమని మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు బుధవారం ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి మిట్ట లో రంగనాథన్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లిలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన వ్యక్తి రంగనాథం రెడ్డి అని ఆయన పార్టీకి ఎనలేని సేవలు అందించారని అన్నారు నేడు ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమని పార్టీకి తీరని లోటని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గురువారెడ్డి జిల్లా క్రియాశీలక కార్యదర్శి విజయబాబు, మండల కన్వీనర్ మనీ, ఎంపీపీ సరిత జనార్ధన్, యువ నాయకుడు ఎంపీటీసీ కోటిరెడ్డి బాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలప్ప, సర్పంచ్ అధ్యక్షుడు దిలీప్ రెడ్డి, నాయకులు బాబు , కో ఆప్షన్ మెంబెర్ యేసయ్య,అమృత రాజ్, ఆనందయ్య, యుగంధర్ రెడ్డి ,సుధా,



వైసీపీ నాయకులు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## శీర్షిక:అక్షరమా..!



మనిషి తెలివిమీరిన చేష్టలు చేస్తూ... పకృతి మాతకు విఘాతం కలిగిస్తూ...
రకరకాల ఉడుపులతో వేషధారణ చేస్తూ...మతిమాలిన మితిమీరిన తెలివి తేటలతో సంస్కృతి సంప్రదాయాలను నాశనం చేస్తూ...కాయంలో ప్రాణం పోయాక ఒక్క క్షణం కూడా ఇంట్లో ఉంచుకోని బంధాలు కోసం అబద్ధాలు, మోసాలు చేస్తూ... కళేబరాలతో కల్తీ నూనెలు తయారు చేస్తూ... రాజ్యం ఏలుతున్న దుష్ట నికృష్ట రక్కసులను నామరూపాలు లేకుండా చేసే అణ్వా యుధమైపో అక్షరమా..!గుంట నక్కల మాయతెరల వెనుక కృంగుతున్న... కనులుండీ కబోదులుగా మారుతున్న ప్రతి మనిషి లోని అజ్ఞాన తిమిరాలను సంహరణ చేసి వారి జీవితాల్లో చిరుదీపమై వెలిగేట్లు చేయి అక్షరమా..!(శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి). మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.

# మహిళల అభ్యున్నతికి కృషి చేస్తుంది
## ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం.



వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 30: మహిళలకు స్వయం ఉపాధి కల్పించి వారి అభ్యున్నతికి తోడ్పడుతూ మహిళా సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీడీఓ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం వరదయ్యపాలెం సచివాలయం1నందు శిక్షణ శిబిరాన్ని టీడీపీ మండల అధ్యక్షుడు పి యుగంధర్ రెడ్డి,నాయకులు ప్రారంభించారు.శిక్షణ కో ఆర్డినేటర్లు సుమతి,పద్మ, మునిభూషణమ్మ లు జ్యోతి ప్రజ్వలన చేశారు.గ్రామాలలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించుటలో భాగంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన (టైలరింగ్) కుట్టు మిషన్ కేంద్రాలను తెదేపా మండల అధ్యక్షుడు పి యుగంధర్ ఏర్పాటు చేశారన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళల సంరక్షణే ధ్యేయంగా,మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని అన్నారు,స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా లబ్ధిదారులను ఎంపిక చేసామని,వీరందరికీ 90 రోజులపాటు శిక్షణ అందించి అనంతరం ఉచితంగా కుట్టు మిషన్ అందించడం జరుగుతుందని తెలిపారు.డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ శిక్షణ శిబిరం నందు శిక్షణ పొందే వారందరూ నైపుణ్యాన్ని బాగా పెంపొందించుకోవాలని,నేటి తరానికి అనుగుణంగా అదునాతన డిజైన్ లతో కుట్టే విధంగా శిక్షణ పొందాలని,కచ్చితంగా విధిగా హాజరై శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.పేద, మధ్యతరగతి కుటుంబాల వారు మగవారి సంపాదన మీద మాత్రమే ఆధార పడకుండా వారికి చేదోడు వాదోడుగా ఉండేందుకు మహిళలు స్వయం ఉపాధి సంపాదించుకునే విధంగా ఈ శిక్షణ శిబిరాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అలానే డ్వాక్రా సంఘాల ద్వారా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు లోన్లు అందిస్తుందని,కేంద్ర ప్రభుత్వం కూడా మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు అందిస్తుందని మహిళలు వీటన్నిటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందడంతో పాటు మరి కొంతమందికి ఉపాధి చూపించే విధంగా ఆలోచన చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఓ బసిరెడ్డి,వార్డు మెంబర్ ఫతాన్,సురేశ్ రెడ్డి,రమేష్ రెడ్డి,మోహన్ నాయుడు, నాగార్జున్,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానం భూదానమున కు....
### విరాళం అందించిన యూనిట్ ఇంచార్జ్ ఆర్ గిరిధర్



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 30: శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ దేవస్థానం భూదానమున కు 15,000 రూపాయల తో రెండు చదరపు అడుగులు "భూదానం" చేసిన కర్లగడ్డ యూనిట్ ఇంచార్జ్ ఆర్ గిరిధర్.. వారికి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిచేసిన పాలకవర్గం చైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

# వేసవి నేపథ్యంలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టండి

### తాగు నీటి సమస్య పరిష్కారానికి నిధుల కొరత లేదు....
### విధుల పట్ల నిర్లక్ష్యం కనబరిస్తే చర్యలు తప్పవు
### జనవరి మాసం నుండి ఈ అంశం పై తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నాం
### పూర్తి స్థాయిలో ఎంపిడిఓ లు, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన అనంతరం ప్రతిపాదనలను పంపండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఏప్రిల్ 30: వేసవిని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఎటువంటి తాగు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు గానే ప్రణాళికలు రూపొందించుకుని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎంపిడిఓ లను ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు అన్ని మండలాల ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఆర్ డబ్ల్యూ ఎస్ డిఈ లు, ఏఈ లతో తాగు నీటి ఎద్దడి నివారణకు తీసుకుంటున్న చర్యల పై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో వేసవి లో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. మండల స్థాయిలో సురక్షిత తాగునీటిని సరఫరా చేసే భాద్యత ఎంపిడిఓలు, పంచాయతీ సెక్రెటరీల దని, వీటి పర్యవేక్షణ భాద్యత ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులదన్నారు. వాటర్ ట్యాంక్ లను మాసానికి ఒకసారి శుభ్రం చేస్తున్నదీ లేనిది ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు పర్యవేక్షణ చేయడం, బయోలాజికల్ టెస్టింగ్ చేసి సురక్షిత నీటిని అందజేసే విషయంలో రెండు శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేసినట్లు జియో ట్యాగింగ్ తో ఫోటోలు తీసి అందుకు సంబంధించిన రికార్డుల నిర్వహణ పక్కా గా ఉండాలన్నారు. వాటర్ ట్యాంక్ లను శుభ్రం చేయని పంచాయతీ సెక్రెటరీ లకు నోటిస్ లను ఇవ్వాలన్నారు. ఎంపిడిఓ లు ఈ విషయంలో క్షేత్ర స్థాయిలో పంచాయతీల వారీగా ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో పర్యటించి సురక్షిత మంచి నీరు ప్రజలకు అందుతున్నది లేనిది పరిశీలించాలని, ఈ పర్యటన లో ఎక్కడైనా నీరు కలుషితం అవుతున్నట్లు గుర్తిస్తే వెంటనే అందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వేసవిలో తాగునీటి కొరకు ప్రజలు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశ్యంతో అవసరమైన చోట బోర్ల డీపెనింగ్, ట్రాన్స్పోర్టేషన్ ప్రతిపాదనలను పంపే విషయంలో పూర్తిగా విచారించిన అనంతరం ప్రతిపాదనలను పంపాలని ఆదేశించారు. ఎంపిడిఓ లు వైద్య శాఖ అధికారులతో తరచూ సమావేశాలు నిర్వహించడం ద్వారా నీరు కలుషితం కావడం ద్వారా వ్యాప్తి చెందుతున్న వ్యాధుల విషయం తెలుస్తుందని, అందుకు అనుగుణంగా నివారణ చర్యలు చేపట్టేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఈ దిశగా పని చేయాలన్నారు. తాగునీటి పరిష్కారానికి నిధుల కొరత లేదని, పంచాయతీ నిధుల నుండి, జిల్లా పరిషత్ నుండి నిధులను కూడా కేటాయించడం జరుగుతుందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమస్య నివారణ పై దృష్టి పెట్టాలన్నారు. కొత్త బోర్లు వేసిన చోట పైప్ లైన్, పంపు సెట్, మోటర్, విద్యుత్ కనెక్షన్ అన్ని ఇచ్చిన తరువాతనే ఆ పని పూర్తి అయినట్లు అవుతుందని తెలిపారు. జిల్లా లో గత 15 రోజుల వ్యవధిలో 32 ట్రాన్స్పోర్టేషన్ టై అప్ ల ద్వారా నీటి సరఫరా చేపట్టామని, 210 పంపు సెట్ లు మరమ్మత్తులు గురి కాగా వాటిని పూర్తిగా రిపేర్ చేసి వాడుకలోకి తెచ్చామని, 155 చోట్ల పైప్ లైన్ ల లీకేజి గుర్తించి పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేశామని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు వివరించారు.పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసినట్లు ఋజువైతే కఠిన చర్యలు తప్పవని, ప్రజా ప్రయోజనాలకు ప్రభుత్వ నిధులను ఖర్చు చేయాలని పంచాయతీ సెక్రెటరీ లు వారి భాద్యతలను గుర్తెరిగి పని చేసేలా ఎంపిడిఓ లు పంచాయతీల వారీగా సమీక్ష నిర్వహించాలన్నారు. ఈ సమావేశం లో జెడ్పి సిఈఓ రవి కుమార్ నాయుడు, డిపిఓ సుధాకర్ రావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ నరేంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036